| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : జె. బాపు రెడ్డి | | | సంగీతం | : కె. రామాచారి |

# 94. ఇదే

ప ॥ ఇదేకాంతి ఇదేశాంతి – ఇదే మకర సంక్రాంతి
ప్రతీ యేటా ఏతెంచే – ఎనలేని జయంతి
ఆసేతు హిమాచలం – ఆవరించు విక్రాంతి
అందరి డెందాలను – అలరించే వాసంతి ॥ ఇదే ॥

చ ॥ 1 మంచుపైట సవరించీ – పొలాలన్ని పండించి
పేదల గాదెలు నింపే – ప్రియ దర్శన సీమంతి ॥ ఇదే ॥

చ ॥ 2 ఇంటి ముందు అందాల గొబ్బిళ్ళను వెలయించి
కమ్మని ఆలోచనల గుమ్మడులను పూయించి
ముద్దుల మాయమ్మ – మన దేశపుటమ్మ ॥ ఇదే ॥

చ ॥ 3 దేశభక్తి ధీశక్తి దీపాలను వెలిగించీ
డూ డూ బసవన్నలకు ధీరోద్ధతి బోధించే
సమతా సౌభాగ్యవాణీ – సమతా సౌభాగ్యవాణీ ॥ ఇదే ॥